# 6వ వార్డు అభివృద్ధికి ‘రాజ్ కుమార్‘ సంకల్పం



- 6వ వార్డు ప్రగతికి వారధిగా...
- సింహం గుర్తుపై పోటీ..అధికారులతో సమన్వయమే లక్ష్యం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఫిబ్రవరి7:** వార్డు సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 6వ వార్డు ఎన్నికల బరిలో విద్యావంతుడైన అభ్యర్థి నేనావత్ రాజ్ కుమార్ (రాజ్ సర్కార్) దూసుకుపోతున్నారు. ‘సింహం’ గుర్తును కేటాయించుకున్న ఆయన, తనదైన శైలిలో ప్రచారాన్ని ఉధృతం చేస్తూ ఓటర్ల ఆదరాభిమానాలను చూరగొంటున్నారు. **అనుభవం తోడై.. సేవాపథంలో:**రాజ్ కుమార్ గతంలో ఒక ఉన్నత స్థాయి ఐపీఎస్ అధికారి వద్ద పనిచేసిన అనుభవం కలిగి ఉండటం విశేషం.పాలనాపరమైన అంశాలపై,అధికారులతో పనులు చేయించుకునే విధానంపై పూర్తి అవగాహన ఉన్న అభ్యర్థిగా ఆయనకు వార్డులో మంచి గుర్తింపు లభిస్తోంది. కేవలం హామీలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించి ప్రజా సమస్యలను తీర్చడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేస్తున్నారు. **వార్డు ప్రగతికి వారధిగా:**6వ వార్డు ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు మధ్య ఒక వారధిలా ఉండి ప్రతి సమస్యను పరిష్కరిస్తాను. విద్యావంతుడిగా అభివృద్ధి ప్రణాళికలతో మీ ముందుకు వస్తున్నాను. నాకు ఒక్క అవకాశం ఇచ్చి ‘సింహం’ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని రాజ్ కుమార్ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.వార్డులో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, నీటి సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్‌తోనే మున్సిపాలిటీల అభివృద్ధి

- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి
- అజీజ్ నగర్‌లో చేవెళ్ల మాజీ మాజీ ఎంపీ రంజిత్ రెడ్డితో కలిసి ముమ్మర ప్రచారం
- హస్తం అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఫిబ్రవరి7:** మొయినాబాద్ పట్టణాల సమగ్ర అభివృద్ధి ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్ నగర్‌తో పాటు పలు వార్డుల్లో చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డితో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు.గడపగడపకూ తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ...ప్రజల సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే అభ్యర్థులనే ప్రజలు ఎన్నుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, అభివృద్ధి పనులు వేగవంతం కావాలంటే మున్సిపాలిటీలో హస్తం జెండా ఎగరాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని సందడి చేశాయి.చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ భీమ్ భరత్, జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ తీగల అనితారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మనయ్య తదితరులు పాల్గొన్నారు. మహిళలు, యువత పెద్ద ఎత్తున తరలిరావడంతో వార్డులన్నీ జనసందోహంగా మారాయి.స్థానిక కౌన్సిలర్ అభ్యర్థులు తమ వార్డులలో గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు.

# తొర్రూర్ పుర పోరు..5వ వార్డులో బాపురెడ్డి జోరు

- గతమే సాక్షి.. అభివృద్ధి నా బాధ్యత
- ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా
- 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చాపల బాపురెడ్డి
- కాంగ్రెస్ అభ్యర్థికి సీపీఐ పూర్తి మద్దతు
- వార్డు అభివృద్ధియే లక్ష్యమని హామీ

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో- తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),ఫిబ్రవరి7:** తొర్రూర్ మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు చాపల బాపురెడ్డి తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శనివారం వార్డులో విస్తృతంగా పర్యటించిన ఆయనకు ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. **గతమే సాక్షి.. అభివృద్ధి నా బాధ్యత:** ప్రచార సభలో బాపురెడ్డి మాట్లాడుతూ.. గతంలో తాను సర్పంచ్‌గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. తన హయాంలో చేపట్టిన పనులను ఆయన ఈ సందర్భంగా ఏకరువు పెట్టారు. **పాలనా సౌలభ్యం:** నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం. **విజ్ఞాన గని:** ప్రజల కోసం అత్యాధునిక గ్రంథాలయ ఏర్పాటు. **మౌలిక వసతులు:** వార్డులో కొత్త బోర్లు, తాగునీటి సరఫరా మెరుగుదల. **సుందరీకరణ:** పట్టణ ముఖచిత్రం మార్చేలా సెంట్రల్ లైటింగ్, వాటర్ ఫాల్స్ ఏర్పాటు. **తుది ప్రయాణానికి గౌరవం:** సర్వాంగ సుందరంగా స్మశాన వాటిక **అభివృద్ధి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా:** ప్రచారంలో భాగంగా బాపురెడ్డి మాట్లాడుతూ..5వ వార్డును మున్సిపాలిటీలోనే ఒక ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యమని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు నాకు తెలుసు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తా అని ఆయన ఓటర్లకు హామీ ఇచ్చారు. **మిత్రపక్షాల సమిష్టి వ్యూహం:** ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షమైన సిపిఐ పూర్తి మద్దతు ప్రకటించడం బాపురెడ్డికి కలిసివచ్చే అంశమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.కాంగ్రెస్,సిపిఐ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా ఇంటింటి ప్రచారంలో పాల్గొంటూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు.పొత్తులో భాగంగా కమ్యూనిస్టు శ్రేణులు బాపురెడ్డి గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. **పోలింగ్‌కు సర్వం సిద్ధం:** వచ్చే బుధవారం (ఫిబ్రవరి 11, 2026) న జరగబోయే



పోలింగ్‌లో ఓటర్లు చైతన్యంతో పాల్గొనాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి. **గుర్తు:** కాంగ్రెస్ పార్టీ అధికారిక గుర్తు “చెయ్యి“ **క్రమ సంఖ్య:** 2 పోలింగ్ సమయం: ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అమలులో ఉన్న ఎన్నికల నియమావళిని పాటిస్తూ, బాపురెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్–సీపీఐ కూటమి నాయకులు ప్రజలను అభ్యర్థించారు.

# ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం

- నాగిళ్ల సుధాకర్ ఒకటో వార్డు అభ్యర్థి

**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 7:** చిట్యాల మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల్లో ఒకటో వార్డు స్వతంత్ర అభ్యర్థిగా నాగిళ్ల సుధాకర్ శివనేనిగూడెంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపినారు తనను గెలిపిస్తే ఒకటో వార్డు అభ్యర్థిగా 99% రైతులు ఉన్న శివనేనిగూడెంను వారి స్వార్థం కోసం మున్సిపాలిటీలో కలిపి రైతులకు రైతు కూలీలకు ఉపయోగపడే ఉపాధి హామీ కరువు పని లేకుండా చేశారు ఇది పోనీ ఏమైనా అభివృద్ధి చెందిందా అంటే అది లేదు మున్సిపాలిటీ వచ్చాక గ్రామంలో జరిగిన అభివృద్ధి ఏంటయ్యా అంటే ప్రతి సంవత్సరం ముక్కు పిండి టాక్సు వసూలు చేయడం మన గ్రామంలో చెత్త డంపింగ్ యార్డ్ పెట్టి మన ఆరోగ్యాలతో ఆడుకోవడం తప్ప మన గ్రామానికి ఒరిగింది ఏమీ లేదు. ఇప్పటివరకు అన్ని పార్టీల తరఫున గెలిచిన ప్రజాప్రతినిధులు వారు సొంతంగా అభివృద్ధి చెందారే తప్ప మన గ్రామానికి చేసింది ఏమీ లేదునన్ను ఆదరించండిగెలిచిన తర్వాత చేసే కార్యక్రమాలు మన గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తాను మన గ్రామంలో మిలిగిపోయిన సిసి రోడ్లను వీలైనంత త్వరగా పూర్తి చేస్తాను నేను కౌన్సిలర్ గా గెలిచిన తర్వాత నా సొంత నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను మన గ్రామంలో డంపింగ్ యార్డ్ ను త్వర త్వరగా తొలగించేందుకు కృషి చేస్తాను గ్రామంలో ప్రతి ఏటా జరిగే మహాలింగేశ్వర స్వామి జాతరను నా వంతుగా 25 వేల విరాళం ఇస్తాను నేను గెలిచిన తర్వాత మన గ్రామంలో కోతుల బెడద లేకుండా చేస్తారు మన గ్రామంలో ప్రతి ఆడపిల్ల పెళ్ళికి పదివేల 16 రూపాయల నగదు ఇస్తాను మన ఊరికి సంబంధించిన ఎటువంటి సమస్యలైనా పరిష్కరించేందుకు కృషి చేస్తాను మన గ్రామానికి సంబంధించిన శివాలయం మరియు ఆంజనేయస్వామి ఆలయ కమిటీలను వేసి నిత్య దీపారాధన జరిగే విధంగా కృషి చేస్తాను స్కూల్ నుండి మహాలింగేశ్వర ఆలయం వరకు విద్యుత్ స్తంభాలు స్ట్రీట్ లైట్లు వేయిస్తాను మన గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాను మన గ్రామంలో కరెంటు పరిశుభ్రత మెరుగైన విద్య వైద్య సదుపాయాలు అందేలా చేస్తాను ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి మీ ముందుకు వస్తున్న రేపు 11 వ తారీకు జరిగే చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా సీరియల్ నెంబర్ 6 నెంబర్ లో ఉన్న ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని తెలిపినారు




## వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో ఏన్కూర్ మండల బీఆర్ఎస్ నాయకులు




**తొలి అక్షరం/ ఏన్కూర్ ఫిబ్రవరి 7:** వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం జోరుగా జరుగుతున్నాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏన్కూర్ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వైరా మున్సిపాలిటీలో పరిధిలోని ఇంటింటి ప్రచారంలో పాల్గొని సిపిఐ, సిపిఎం, టీడీపీ పార్టీలు బలపరిచిన, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కట్టా స్వరూప రాణి గెలుపు కోసం ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణాల అభివృద్ధి జరగాలి అంటే ఒక్క బీఆర్ఎస్ పార్టీ వల్లే సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలానే నినాదంతో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు మరియు, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటి ప్రచారంలో ఏన్కూర్ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భుక్యా వినోద్ కుమార్, భుక్యా ధర్మా నాయక్, షైక్ బాజీ, షైక్ చాంద్ పాషా, షైక్ యాకుబ్ పాషా, రాచబంటి వీరభద్రం, కడియాల సుధాకర్, దావీదు, ప్రశాంత్, నవీన్, రావుల కార్తీక్ పాల్గొన్నారు.

## పులిగిల్ల పాఠశాల విద్యార్థులకు గణితంలో మెలుకువలు నేర్పించిన బండారి స్వప్న రాము



**తొలి అక్షరం:వలిగొండ, ఫిబ్రవరి, 07:** తాము నేర్చుకున్న గణిత మెళుకువలను తమ గ్రామంలో గవర్నమెంట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూడా నేర్పించాలనే ఉదేశ్యం తో బండారి స్వప్న రాము గార్లు ఈ రోజు ఉచిత ాూఝఎబం మరియు ఎవసష్త్రఅష మీఫ్త్రం డెమో క్లాస్ లు ప్రారంభించారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను కూడా ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థుల లాగా సృజనాత్మకంగా ఆలోచించే విధంగా గణితం లో మెళుకువలు నేర్పిస్తామని హామీ ఇచ్చారు తొందరలో ాఅశ్రీఱఅవ విధానం లో కూడా బోధనలు జరుగుతాయని తెలిపారు , దీనికి విద్యార్థుల నుండి కూడా మంచి స్పందన లభించింది ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

## ప్రజలకు చట్టపరమైన సాహాయ సేవలను అందించడానికి అవగాహన కార్యక్రమం

- అజ్మీరా మంగ్యా నాయక్ తండా సర్పంచ్ మాలోత్ వెంకట్ నాయక్




**తొలి అక్షరం/ నెక్కొండ ఫిబ్రవరి 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అజ్మీర మాంగ్య తండా గ్రామ పంచాయతీ భవనంలో ప్రజలకు చట్టపరమైన సహాయం మరియు సహాయక సేవలను అందించడానికి సమావేశం/అవగాహన కార్యక్రమాన్ని జిల్లా న్యాయ అధికారి( ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి) గౌరవనీయులైన శ్రీమతి వి.బి. నిర్మలా గీతాంబ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీకల్ సెల్ అథారిటీ సెక్రటరీ ఎం, సాయికుమార్ , గ్రామ సర్పంచ్ మాలోతు వెంకట్ , డిటి రవి , ఎస్సై మహేందర్ , ఎం ఆర్ఐ హంస నరేందర్ ,పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, పి ఎల్ వి రాములు , జిపిఓ రాజేంద్రప్రసాద్ , ఉప సర్పంచ్ సుమన్ , వార్డ్ సభ్యులు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్న జీయర్ స్వామి ఆశీర్వాదం

**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 7:** ముచ్చింతల్ సమతా మందిరంలో చిన్న జీయర్ స్వామివారిని మాజీ మండలి చైర్మన్ నేతి విద్యాసాగర్ తో కలిసి ఆశీర్వాదం తీసుకున్నఇంద్రపాలనగరం గ్రామ లిసర్పంచ్ గర్దాస్ విక్రమ్




## నెక్కొండ ఎంపీడీవో యాసం లావణ్యను కలిసిన చెరువు ముందరి తండ గ్రామ సర్పంచ్ కున్సోత్ మంగమ్మ-శ్రీను



**తొలి అక్షరం/ నెక్కొండ ఫిబ్రవరి 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చెరువు ముందరి తండా గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ - శ్రీను ఉప సర్పంచ్ మూడు మంగమ్మ -రాజేందర్, నెక్కొండ ఎంపీడీవో లావణ్య మేడం కీ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా మూడు రాంబాబు, శ్రీనివాస్, హరిలాల్, మాను, ప్రవిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 7:** నిదానపల్లి మల్లన్న గుట్ట మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవలకు సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ 10000/-రూపాయలు చందా గా ఇచ్చారు.భక్తి భావం తో సామరస్యంగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాళ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల మున్సిపాలిటీలో కారు జోరు

**- కార్యకర్తల హుషారు**





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 7:** నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల మున్సిపాలిటీ 5వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిర్రబోయిన సమత, 6వ వార్డు అభ్యర్థి జడల సంతోషి, 10వ వార్డు అభ్యర్థి నిమ్మనగోటీ శ్రీనివాస్‌లకు మద్దతుగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగాలి

**- మరిపెడలో కవాతు నిర్వహించిన సీఐ మరియు ఎస్ఐలు**



**మరిపెడ తొలి అక్షరం ఫిబ్రవరి 7:** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మరిపెడ సర్కిల్ ఎస్సైలు, మరిపెడ సీఐ తో కలిసి మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) అమలు ఉంటుంది అలాగే విజిబుల్ పోలిసింగ్ నిర్వహణ తో పాటు ఓటర్లలో విశ్వాసం పెంపొందించడం హింసను నివారించడం శాంతి భద్రతల పరిరక్షణ చేయడం జరుగుతుంది అన్నారుఈ కార్యక్రమంలో మరిపెడ సిఐ రాజకుమార్ గౌడ్ ఎస్సై కోటేశ్వరరావు సిరోలు ఎస్సై సంతోష్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్‌తోనే మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు
- ఐదవ వార్డు బిఆర్ఎస్ గెలుపు పక్క మెజారిటీ కోసం ప్రయత్నించండి
- యువ నాయకుడు బోడ చరణ్ మద్దతు గెలుపుకు కొండత బలం రెడ్యా నాయక్
- మార్పు పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాకేష్ రెడ్డి





**డోర్నకల్/మరిపెడ ఫిబ్రవరి 07(తొలి అక్షరం):** తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ధన్యగార రాష్ట్రంగా మార్చారని డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీలోని 5 వ వార్డ్ అభ్యర్థి బోడ భాస్కర్,,వార్డులో ప్రచారం నిర్వహించారు.ఎన్నికల ఇంచార్జ్ బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తులం బంగారం,2500 వందల మహాలక్ష్మి,విద్యార్థులకు స్కూటీ,విద్యా భరోసా లాంటి పథకాలు ఎన్నో ఇస్తానని అబద్దాలతో అధికారంలోకి వచ్చింది తప్ప,ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజలకు ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. మరిపెడ మున్సిపాలిటీలో అభివృద్ధి పై డాక్యుమెంటరీ పట్టణ ప్రజల సమక్షంలో ప్రారంభించడం జరిగిందన్నారు.ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశామో పట్టణ ప్రజలకు తెలుసు అన్నారు. మరిపెడ మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలోనే చర్చ జరిగిందన్నారు.ఇండోర్ స్టేడియం,పార్కులు, సెంట్రల్ లైటింగ్ ఇలాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,మాజీ ఎంపీపీ గడ్డం వేంకన్నా,బీఆర్ఎస్ నాయకులు కాలు నాయక్,గుగులోత్ రాంబాబు ,పనుగోత్ వేంకన్నా, వస్త్రం , బోడ రెడ్డి ,బీఆర్ఎస్ యువ నాయకులు బోడా చరణ్ నాయకులు,మహిళాలు తదితరులు పాల్గొన్నారు..

## గిరిజన వ్యక్తి వీరన్న పై దాడి చేయలేదు: ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్



**డోర్నకల్/మరిపెడ ఫిబ్రవరి 07(తొలి అక్షరం):** మరిపెడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు..రెండో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా టికెట్ కేటాయించి బీఫామ్ ఇవ్వాలని నరేష్,రాంబాబు అన్నదమ్ములు వార్డ్ పెద్దమనుషుల సమీక్షంలో టికెట్ కావాలని అడిగినప్పుడు పార్టీ కోసం కష్టపడ్డ అనిత రాంబాబుకి ఇవ్వడం జరుగుతుందని,రాజకీయ భవిష్యత్తు ఉంది కావున ఇతర అవకాశాలు ఉంటే చూస్తానని మర్యాదపూర్వకంగా మాత్రమే చెప్పడం జరిగిందని ఎవరిపై చేసుకోలేదన్నారు. కేవలం రాజకీయ కక్షపూరితంగానే విమర్శలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా కార్యదర్శి గుగులోతు రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు అభినవ్ రెడ్డి,రెండో వార్డ్ కాంగ్రెస్ నాయకులు ఛత్రు నాయక్,కాంగ్రెస్ మండల నాయకులు, సర్పంచులు,వార్డ్ మెంబర్లు ఇంకా తదితరులు పాల్గొన్నారు..

## ఫిబ్రవరి 12 ఆటో బంద్‌ను జయప్రదం చేయాలి: వేముల మారయ్య

- నాచారంలో ఆటో బంద్ పోస్టర్ ఆవిష్కరణ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ పస్తం) ఫిబ్రవరి 7:** 12న జరగనున్న రాష్ట్రవ్యాప్త ఆటో బంద్ ను విజయవంతం చేయాలని బి ఆర్ టి యు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య పిలుపునిచ్చారు.ఈ మేరకు నాచారం సెంట్ పీటర్ స్కూల్ ఆవరణలో ఆటో, వ్యాన్ డ్రైవర్లతో కలిసి ఆటో బంద్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వేముల మారయ్య మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటమే మార్గమని తెలిపారు. అన్ని ఆటో, వ్యాన్ డ్రైవర్లు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని బంద్ ను సంపూర్ణంగా పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు ఉపాధ్యక్షులు శాతం రమేష్, కాప్రా డివిజన్ అధ్యక్షులు రామాంజనేయులుతో పాటు గోపి, సంతోష్ కుమార్, పాషా బాయ్, శ్రీను, నరేందర్, ప్రవీణ్, ముస్తఫా, సుదర్శన్, ప్రవీణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## మండల కేంద్రంలో జననేత టీపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్
- చెరువు ముందు తండా సర్పంచ్ మంగమ్మ- శ్రీనివాస్







**తొలి అక్షరం/ నెక్కొండ ఫిబ్రవరి 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ఘనంగా పుట్టినరోజు వేడుకలు నర్సంపేట గడ్డపై వికసించిన ప్రజా నాయకత్వం నెక్కొండ మండల కార్యకర్తల గుండె ధైర్యం, జననేత టీపీసీసీ సభ్యులు డోర్నకల్ నియోజకవర్గం ఇన్చార్జి, సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అన్నబోయిన రాజు, గుగులోత్ సుమన్, కొయ్యడ రాజు, గుగులోత్ శ్రీనివాస్ ,గంగపూరి చంద్రమౌళి, చింతల వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో కంచర్లకు అడుగడుగున.. జన నిరాజనం

**జనహోరుతో.. దద్దరిల్లిన పాత బస్తి12,28,29,28,27,26.డివిజన్ లు....**

**డప్పు మొతలతో.. కెసిఆర్ పాటలు, కోలాటలతో.. ఉత్సాహంగా కదిలిన మహిళలు..**

**కంచర్ల ప్రసంగాలకు ప్రజలనుండి విశేష స్పందన...**

**పాల్గొన్న ఎమ్మెల్సీ మంకేన కోటి రెడ్డి, కంచర్ల కృష్ణా రెడ్డి,.....**





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 7:** వివిధ డివిజన్ కార్నర్ మీటింగ్ లలో కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.... నల్లగొండ కు ఎదో మంచి చేస్తారని భారీ మెజారిటీ తో గెలిపించిన నాయకులు నల్లగొండ పరువు తీస్తున్నారని, కెసిఆర్ నల్లగొండ ను దత్తత తీసుకొని 1500 కోట్లతో నల్లగొండ ను సుందరంగా తీర్చి దిద్దినామని.. ఓల్డ్ సిటిని గోల్డ్ సీటీ గా తీర్చి దిద్దే క్రమం లో కొంత వరకు అభివృద్ధి చేశామని... మళ్ళీ అవకాశం ఇస్తే పూర్తి చేస్తామన్నారు.. మేము చేసిన అభివృద్ధి ని చూసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు..

## మళ్లీ కారే రావాలంటున్న ప్రజలు

- కాంగ్రెస్ పాలనలో మళ్ళీ కష్టాలు మొదలయ్యాయి
- కష్టాలు తొలగాలంటే టిఆర్ఎస్ రావాల్సిందే: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 07:** షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6 వార్డు అభ్యర్థికి కేతవత్ రాజేందర్ సింగ్ (టిప్పర్ రాజు)కు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, వార్డు ఇన్చార్జ్ ఉప్పరిగడ్డ చందు నాయక్, ముఖ్య నేతలు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ప్రచారాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అంటేనే కష్టాలు తెచ్చే పార్టీ అని, గతంలో ఆ పార్టీకి ఓటు వేసి ప్రజలు తప్పు చేశామనే భావన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాంటి తప్పు మరొకసారి చేయబోమని ప్రజలు నిక్కచ్చిగా చెబుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలకు తీరని ఇబ్బందులు తెచ్చిపెట్టిందని ఆరోపించారు. వ్యాపారాలు, రియల్ ఎస్టేట్, చిన్న వ్యాపారులు, కూలీలు సహా అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని విమర్శించారు.మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని, సంక్షేమం అభివృద్ధి మళ్లీ పరుగులు పెడతాయని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తిరిగి పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు.ఉద్యమాల నుంచి పుట్టిన పార్టీ బీఆర్ఎస్‌కు మీ ఆశీర్వాదం అవసరమని, 6వ వార్డు అభ్యర్థి కేతావత్ రాజేందర్ సింగ్ (టిప్పర్ రాజు)కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థినే గెలిపించుకుంటామని స్థానికులు స్పష్టం చేస్తున్నారని తెలిపారు.ఉప్పరిగడ్డ చందు నాయక్ మాట్లాడుతూ.... రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని,మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ ప్రభుత్వం దక్కించుకుంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు. వార్డ్ కౌన్సిలర్ గా కేతావత్ రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

